TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 172 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.17.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి





## మంత్రులతో కలిసి సదర్మాట్ బ్యారేజిని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి

నిర్మల్ జిల్లా జనవరి 16 అమృత్ తెలంగాణ మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ ద్వారా వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. 2016 అక్టోబర్‌లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును 676.592 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించగా, ఇందుకోసం 1,176 ఎకరాల భూమిని సేకరించారని పేర్కొన్నారు. ఈ బ్యారేజీ ద్వారా నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ మండలాల్లో 12 వేల ఎకరాలు, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ప్రాంతాల్లో 5 వేల ఎకరాలు కలిపి మొత్తం 18,016 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో కడెం, ఖానాపూర్, కోరుట్ల మండలాల్లోని 34 గ్రామాల వ్యవసాయ భూములకు సాగునీరు అందనుందని వివరించారు. పాత సదర్మాట్ అనికట్, గంగానాలా ఆయకట్టు స్థిరీకరణకు 1.58 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నీటిని సాగు అవసరాలకు అనుగుణంగా విడుదల చేస్తామని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలతో పాటు, పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఎం పర్యటన విజయవంతం

**సబ్బండ వర్గాల అభివృద్ధియే ప్రజాప్రభుత్వం ప్రధాన ధ్యేయం:**

**బాసరలో విశ్వ విద్యాలయ ఏర్పాటుకు చర్యలు.**

**సదర్మాట్ బ్యారేజికి పి. నర్సారెడ్డి పేరు పెడతాం.**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.**



నిర్మల్ బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



జిల్లా గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు 550 కోట్లను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నిర్మల్ జిల్లా జనవరి 16 అమృత్ తెలంగాణ సబ్బండ వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నూతన రేషన్ కార్డులు అందివ్వడంతోపాటు, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి ఎన్నో రకాల పథకాలతో రాష్ట్ర ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, మహిళా సంఘాల సభ్యులను వెయ్యి బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూమిని హైదరాబాద్ నడి బొడ్డున మహిళా సంఘాలకు కేటాయించి, వారి ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా ప్రజల కోరిక మేరకు బాసరలో యూనివర్సిటీను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని వెల్లడించారు. ఇండ్లు లేని పేదలకు నిలువ నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. అదిలాబాద్ జిల్లాలో పదివేల ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక వాడను నెలకొల్పుతామని చెప్పారు. దీని ద్వారా జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాతో సమానంగా నిర్మల్ జిల్లాకు నిధులు కేటాయించి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చనక కొరాట, సదర్మాట్ బ్యారేజీల ద్వారా వీడు భూములు సస్య శ్యామలమవుతాయని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా సంఘాలకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు కలిసి అందించారు. నిర్మల్ ఉత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు.

**రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తాం: రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.**

రాష్ట్రంలోని రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సాగునీరు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని ఆధునికరిస్తామని వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మిగిలి ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిచేస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదవారికి అందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు: జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పేదల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు లేని పేద వారందరికీ సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశంతో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించామని చెప్పారు.

అంతకుముందు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

**నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,** జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ ఆధునీకరించాలని కోరారు. నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని తెలిపారు. జెడ్పి భవన నిర్మాణం తో పాటు, రోడ్లు, వంతెనల నిర్మాణాలు మరమ్మత్తులు చేయాలని చెప్పారు. నిర్మల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన మేర నిధులు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దండే విటల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ..

## కార్యక్రమంలో పాల్గొన్న విగ్రహ దాత డాక్టర్ దేవేందర్ రెడ్డి.....


## విగ్రహ దాతను ఘనంగా సన్మానించిన అంబేద్కర్ సంగం జిల్లా నాయకులు గ్రామస్తులు........




అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ చేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహ దాత డాక్టర్ ఏనుగు దేవేందర్ రెడ్డి,ని ఘనంగా సన్మానిస్తున్న గ్రామస్తులు



నిర్మల్ జిల్లా మామడ జనవరి 16 (అమృత్ తెలంగాణ) నిర్మల్ జిల్లాలోని మామడ మండలంలో గల న్యూ సాంగ్వి గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, విగ్రహ దాత డాక్టర్ ఏనుగు దేవేందర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, మామడ మండల అధ్యక్షులు దేవుళ్ళ మధు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొంద్ర రాజారెడ్డి, మండల అధ్యక్షులు బత్తుల రంజిత్, గ్రామ సర్పంచ్ అశ్విన్ రెడ్డి, మండల నాయకులు బాపురెడ్డి, మామడ సర్పంచ్ సూరి, సచిన్, వివిధ మండలాలు అంబేద్కర్ సంఘాల నాయకులు బ్యాగరి సుధాకర్, రోడ్డ గంగన్న, కట్ల రాజన్న, మైపాల్, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు బ్యాగరి చిన్న సాయన్న, దేవేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల పై లేదు.. మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్



మాజీ మంత్రి జోగు రామన్న ఇంటి వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న



మాజీమంత్రి జోగు రామన్న ఇంటి వద్ద పోలీస్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చనాక కొరట ప్రాజెక్టు రాయల్ రాన్ కు రావడం సిగ్గుమాలిన చర్యని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు...జిల్లా రైతాంగానికి 50వేల ఎకరాలకు నీరు అందించాలనే సంకల్పంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి రైతులకు నీరందించాలని సంకల్పంతో కృషి చేస్తుంటే.. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఒక ఎకరాకు కూడా నీరు అందించలేని రాయల్ రన్ చేయడం దానిని సీఎం ప్రారంభించడం సిగ్గుచేటు మాలిన చర్య అని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు... జిల్లా రైతాంగానికి అండగా ఉంటూ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం పర్యటన ముట్టడి పిలుపునివ్వగా శనివారం అర్ధరాత్రి నుండే పోలీసులు ముందస్తులు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని మాజీ మంత్రి జోగు రామన్న మండిపడ్డారు.. భేల,జైనథ్, ఆదిలాబాద్ మండల నాయకులను ఎక్కడకక్కడ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. రైతు ఒక్క ఎకరానికి కూడా మీరు అందించలేని సీఎం పర్యటనను రైతులు వ్యతిరేకిస్తున్నారు అన్నారు. రైతు సమస్యలు పరిష్కరించడంపై ధ్యాస లేని ఈ ముఖ్యమంత్రి కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ట్రయల్ రన్ అంటూ మోసం చేయడం సమంజసం కాదన్నారు.. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ రైతుల పట్ల కనీస అవగాహన లేకుండా ట్రాయల్ రాన్ అడ్డుకోకపోవడం శోచనీయమన్నారు.

# షటిల్ టౌర్నమెంట్ ను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- క్రీడలతో ఆరోగ్య సమస్యలు తలెత్తవు
- షటిల్ ఆడి యువకులను ఉత్సాహపరిచి
- చేడు వ్యసనాలకు యువకులు బానిసలు కావొద్దు
- ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు









అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : ఇచ్చోడ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఈరోజు ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి ప్రతీ ఏటా నిర్వహించే కీ.శే. లోక శ్రీనివాస్ రెడ్డి స్మారక షటిల్ టౌర్నమెంట్ ను ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిగా ప్రారంభమైన ఇరు జట్లను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిచయం చేసుకుని పలకరించారు. అనంతరం మాట్లాడుతూ.. యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, ఈ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేయించామని అన్నారు. యువకులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని, క్రీడలతో మానసికోల్లాసంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. యువకులకు క్రీడల్లో ఎలాంటి సహాయం కావాలన్న అన్నగా అందరూ తన వద్దకు రావొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, సర్పంచ్ జలై జాకు, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సర్పంచులు అజీజ్, రాథోడ్ రమేష్, సాబీర్, వార్డు మెంబర్లు సాబీర్, గణేష్, నాయకులు శివారెడ్డి, రమేష్ రాహుల్ ముండే, విజయ్, రషీద్, మహేష్, సచిన్, మల్లేష్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు

# వెల్టూరులో రహదారి భద్రతపై అవగాహన

సదాశివపేట :అమృత్ తెలంగాణ: సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ాతీతీఅజవ ఖఅస ాశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట ఎమ్మార్వో, ఆర్టీసీ కంట్రోలర్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొనగా, సుమారు 150 మంది గ్రామస్తులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రహదారి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామస్తులకు క్రింది రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని సూచించారు. అలాగే రోడ్డుపై స్టంట్లు చేయకూడదని, అతివేగంగా వాహనం నడపరాదని, లైన్ క్రాసింగ్ చేయకూడదని తెలిపారు. లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలకు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో రహదారి భద్రతపై మంచి అవగాహన ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

# సీఎం పర్యటన విజయవంతం...

## సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిన కలెక్టర్ అభిలాష అభినవ్......



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా జనవరి 16 అమృత్ తెలంగాణ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు సహకరించిన జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బందికి, పోలీసు శాఖకు, బహిరంగ సభలో పాల్గొన్న ప్రజలకు, అలాగే సహకరించిన ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సీఎం రేవంత్ రెడ్డికి బొకే ఇస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : చెనాక కోరటా బ్యారేజ్ హతి ఘాట్ పంపు హౌస్ ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హెలిప్యాడ్ వద్ద డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్,జిల్లా నాయకులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని.జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు ని, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి బ్యారేజ్ ప్రారంభోత్సవం లో పాల్గొనడం జరిగింది

# మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని ఆలింగణం చేసుకున్న ముఖ్యమంత్రి

## ఆశ్చర్యపోయిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు......



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నీ ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నిర్మల్ జిల్లా జనవరి 16 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి స్వాగతం పలికిన,ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి,నీఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,

# కట్టెల లారీ బోల్తా.. హైదరాబాద్ విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ ఇనాంగుడ దగ్గర కర్ర చెక్కలతో వెళ్తోన్న లారీ బోల్తా పడింది. దీంతో హైదరాబాద్ –విజయవాడ హైవేపై దాదాపు 10 కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఘటనా స్థలానికి వచ్చిన వనస్థలిపురం, అబ్దుల్లాపూర్ మెట్ ట్రాఫిక్ పోలీసులు మూడు జేసీబీలు, రెండు క్రేన్ లతో క్లియర్ చేస్తున్నారు. కర్రచెక్కలను పక్కకు తొలగిస్తున్నారు. సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే సమయంలో కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. హైవేపై ఎక్కడ ప్రమాదం జరిగినా, ట్రాఫిక్ జామ్ అయినా.. కమాండ్ కంట్రోల్ కి సమాచారం అందేలా డ్రోన్లతో నిఘా పెట్టారు. ప్రజలు సేఫ్?గా గమ్య స్థానాలు చేరేలా భద్రతా చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లా మీదుగా వెళ్లే ఎన్ హెచ్ 65 రహదారిపై 24 బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో పోలీస్ సిబ్బంది, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలతో పాటు డ్రోన్లను రంగంలోకి దించారు.

# రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

## రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.








ఆదిలాబాద్ జిల్లాలోని బోరజ్ మండలం హత్తి ఘాట్ వద్ద చనాక--కోరట్ ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం భోరజ్ మండలం హాతిగట్ గ్రామంలోని చనాక-కోరాట పంప్ హౌస్ హౌస్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి లతో కలిసి బటన్ నొక్కి ప్రారంభించి, లోయర్ పెన్ గంగ ప్రాజెక్టు ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, రైతు అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదిలాబాద్ అడవుల జిల్లా వర్షాధార వ్యవసాయ సాగు చేస్తుందని, ప్రజల త్రాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ప్రజల సుదీర్ఘ స్వప్నం పెన్ గంగ ప్రాజెక్టును సాకారం చేసిందని తెలిపారు. ప్రభుత్వం 1 వేయి 891 కోట్ల రూపాయల వ్యయంతో పరిపాలన అనుమతులు మంజూరు చేయగా 5.12 టి.ఎం.సి. లా నీటిని వినియోగించుకునే విధంగా చనాక కొరాటా బ్యారేజీతో పాటు పెన్ గంగ ప్రాజెక్టు రూపకల్పన చేయబడిందని, ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ రూరల్, బీంపూర్, జైనథ్, బేల మండలాలలోని 89 గ్రామాలలో 51 వేల ఎకరాలకు సాగునీరు, ఈ ప్రాంతాల ప్రజలకు త్రాగునీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఆయకట్టుకు నీటిని అందించేందుకు డి14 నుండి డి19 గల ఉప కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ప్రాజెక్టులు భాగంగా నీటిని నిల్వ చేసేందుకు పిప్పలకోటి బ్యాలెన్సింగ్ జలాశయం నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. చనాక కొరాట్‌బ్యారేజ్ కు అనుబంధంగా ప్రధాన కాలువ, మోటార్లతో పంపు హౌస్ పనులు కొనసాగుతున్నాయని, తాంసి, భీంపూర్ మండలాలలోని 15 గ్రామాలలో గల 13 వేల 500 ఎకరాల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు 368 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లోయర్ పెన్ గంగ ప్రాజెక్టుకు అనుబంధంగా ప్రధాన కాలువ 47 కి.మీ. నుండి 89.90 వరకు, డిస్ట్రిబ్యూటరీ కాలువలు డి14 నుండి డి26 వరకు, పిప్పల్ కోటి నిల్వ జలాశయం నిర్మాణం ద్వారా తాంసి, బీంపూర్, ఆదిలాబాద్, జైనథ్, బేల మండలాలలో గల 75 గ్రామాలలో 51 వేల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసుకురావడం కొరకు 1 వేయి 227 కోటి రూపాయలు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులకు గాను 3 వేల 313 ఎకరాల భూ సేకరణ అవసరం ఉండగా ఇప్పటివరకు 1 వేయి 545 ఎకరాల భూమి సేకరించి 117 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని తెలిపారు. ప్రధాన కాలువ నిర్మాణంలో భాగంగా 138 కట్టడాలు చేపట్టడం జరిగిందని, సాత్నాల నదిపై 1.675 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రీకాస్ట్ పోస్ట్ టెన్షన్డ్ వయాడక్ట్ కొరకు 259.81 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉపకాలవల నిర్మాణం చేపట్టి నూతన ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంపొందించడంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

అంతకుముందు హెలిప్యాడ్‌కు వద్ద జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

అనంతరం పంపు హౌస్ వద్ద పోలీసు గౌరవ వందనం స్వీకరించి, ఫోటో స్టాల్ ను సందర్శించారు. నీటి విడుదలకు సంబంధించిన వివరాలను కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలియజేశారు.



తదుపరి నాగోబా ఆలయ కమిటి సభ్యులు జాతరకు రావాలని ముఖ్యమంత్రి, మంత్రులను కలెక్టర్, ఎస్పీ లతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించి నాగోబా ప్రతిమ గల మెమోంటో ను కలెక్టర్, ఎస్పీ అందజేశారు.

ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీఓ స్రవంతి, ఎమ్మెల్సీ దండే విఠల్, జిసిసి చైర్మన్ తిరుపతి, గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వ కళ్యాణ్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదంలో మరణించిన సెంట్రింగ్ లేబర్ సంఘం సభ్యుడికి ఆర్థిక సాయం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 16: మెట్ పల్లి పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీకి చెందిన జవ్వాజి ప్రభాకర్ సెంట్రింగ్ పని చేసుకుంటూ డిసెంబర్ 25న రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత బుధవారం రోజున మరణించాడు అతని కుటుంబ పరిస్థితి చూసి మరణించిన సెంట్రింగ్ లేబర్ సంఘం సభ్యుడు అయిన జవ్వాజి ప్రభాకర్ భార్య మంజులకి ఆర్థిక సహాయంగా 15000 రూపాయలు మెట్ పల్లి సెంట్రింగ్ లేబర్ సంఘం సభ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు గద్దల బాలరాజు గౌరవఅధ్యక్షులు సోమిడి రాజకుమార్, మద్దెల నితిన్,సోమిడి దిలీప్,సోమిడి ప్రసాద్, సోమిడి రాజశేఖర్, పొట్ట ప్రసాద్, పొట్ట రాజేందర్, బూరం లక్ష్మణ్, పొట్ట రాజేశ్వర్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలనకు కృషి

ముధోల్ : అమృత్ తెలంగాణ:అంధత్వ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ అన్నారు.ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో బోస్లే గోపాలరావు పటేల్ కంటిదవాఖన ముధోల్ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి సర్వే నిర్వహించి కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులను వైద్యులు గుర్తించారు. వృద్ధులకు ప్రత్యేక హోం కేర్ సర్వీస్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కంటి ఆపరేషన్ల నిమిత్తం వైద్య కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. కంటి దవాఖానా వారు ఉచితంగా రోగులకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు కంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్రి కోటయ్య , నాయకులు అనిల్,చిన్న ముత్యం, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శివశంకర్ జాతర..



కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని రామనాయక్ తండా లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ శంకర్ జాతర నిర్వహించారు. జాతర లో భాగంగా బుధువారం కుస్తీ పోటీలు నిర్వహిచారు.కుభీర్ మండలంతో పాటు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి మల్లాయోధులు భారీగా తరలి వచ్చి కుస్తీ పోటీలో పాల్గొన్నారు. ఢిల్లీకి చెందిన మహిళా కుస్తీ పోటీ, ఒంటి చేతి కుస్తీ పోటీలు ప్రత్యేక ఆకర్షంగా నిల్చాయి. ప్రతి ఏడాది అనవయితీ ప్రకారం సంక్రాంతి పర్వదినం రోజు జాతర నిర్వహించి కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తండా వాసులు తెలపరు.ముందుగా సేవాలాల్ జాజదాంబ ఆలయల్లో ప్రత్యేక పూజలు చేసి కుస్తీ పోటీలు ప్రారంభించారు.ఈ పోటీలను ఎస్ ఐ కృష్ణ రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించగా గెలుపొందిన మల్ల యోధులకు కమిటీ సభ్యులు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ చవాన్ వందన బాయి, బిక్కు లాల్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్ కుభీర్,సర్పంచ్ కందురు సాయినాథ్ ,అశోక్ చవాన్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ లు గ్రామస్తులు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీద మధ్యతరగతి ప్రజలకు భరోసా సీఎం సహాయ నిధి. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 16: పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలవగ స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్ ఓ సి నీ అశ్వినీ కి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఎల్లారెడ్డి,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## పండుగ పూట విషాదం.. గుండెపోటుతో ఉప సర్పంచ్ మృతి

నవాబుపేట: అమృత్ తెలంగాణ:వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో పండుగ పూట తీవ్ర విషాదం నెలకొంది. గురువారం ఉదయం గ్రామ ఉపసర్పంచ్ గుర్రం సూరి అలియాస్ బెస్త సూరి (40) గుండెపోటుతో మృతి చెందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గ్రామ 4వ వార్డు మెంబర్ గా ఎన్నికైన ఆయనను సహచర వార్డు సభ్యులు, సర్పంచ్ ఏకగ్రీవంగా ఆయనను ఉప సర్పంచ్ గా ఎంపిక చేశారు. సూరి ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఎన్నికలు ఏవైనా బీజేపీ ని ఆశీర్వదిస్తున్న ప్రజలు : ఎమ్మెల్యే పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : బీజేపీ సుపరిపాలన అందిస్తుందన్న ప్రజల నమ్మకం మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయంతో మరో మారు రుజువయిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మహారాష్ట్ర లోని ముంబై తో పాటు ఇతర మున్సిపాలిటీలో బీజేపీ దాని అనుబంధ పార్టీలు విజయం సాధించడంతో ఆదిలాబాద్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేపట్టారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణులు చేపట్టిన సంబరాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుని విజయోత్సవ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. దేశంలో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయ డంకా మోగిస్తుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలతో పాటు మహారాష్ట్రలో ముంబై తో పాటు ఇతర మున్సిపాలిటీలో బీజేపీ పార్టీతో పాటు దాని అనుబంధ పార్టీలు 85 శాతానికి పైగా గెలుపొందడం చూస్తే మరోమారు బీజేపీ కి ప్రజలపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలే త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ కి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశంలో భవిష్యత్తు అంతా భారతీయ జనతా పార్టీ దేనని పేర్కొన్నారు. దేశంలో సురక్షిత పాలన సాగుతోందంటే అది భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీ పాలనలోనే సాధ్యమని వెల్లడించారు. మునిసిపాలిటీలో కానీ, పంచాయతీలో కానీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్న నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ పార్టీ నాయకులు, లాలా మున్నా ఆకుల ప్రవీణ్ . నగేష్ దినేష్ మటోలియా భీమ్సేన్ రెడ్డి వేద వ్యాస్ శివ కుమార్ .కార్తీక్ . కృష్ణ యాదవ్ . గట్టిగా క్రాంతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు టిక్కెట్ల వేట




ఆలేరు :అమృత్ తెలంగాణ: ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలు ఆయా పార్టీల టిక్కెట్ల కోసం పైరవీలు జోరు అందుకున్నాయి.శనివారం నాడు ఎన్నికల రిజర్వేషన్ ఖరారు కానున్న నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్యకర్తలు గత 15 రోజుల క్రితమే పోటీ చేసేందుకు సుముఖత చూపే వ్యక్తులు పేర్లు ఇచ్చారు.తమకు రిజర్వేషన్ అనుకూలిస్తే ఎక్కడ నుండి పోటీ చేయాలని లెక్కలు వేసుకుంటున్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వద్దకు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య వద్దకు మాజీ డి. సి. సి. బి. చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వద్ద మంతనాలు ప్రారంభించారు.తమకు తెలిసిన వారితో పైరవీలు చేయించుకోవడం స్థానిక నాయకులతో చెప్పించుకోవడం పోటీ పడుతున్న అభ్యర్థులు శుక్రవారం నాడు ఉదయం నుండి ప్రారంభించారు.అధికార పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పోటీ పడుతున్న ఆయా పార్టీల నాయకుల వివరాలు. కాంగ్రెస్ నుండి టికెట్లు ఆశిస్తున్న వారిలో దోనమకొండ కృష్ణ ఎగ్గిడి శ్రీశైలం ఎండి సలీం లోకేష్ నీలం పద్మ. ఎం ఏ. ఇజాజ్ ఆకవరం మోహన్ రావు చింతకింది మురళి సందుల సురేష్ బిజిన భాస్కర్ వట్టిపల్లి శ్రీనివాస్ కట్టె గుమ్మల సాగర్ రెడ్డి అంగడి ఆంజనేయులు మార్గం శ్రీధర్ వట్టిపల్లి రాజు కాసుల భాస్కర్ ముదిగొండ శ్రీకాంత్ తాళ్లపల్లి మహేష్ .చిక్క శ్రావణ్ చాగంటి లావణ్య కృష్ణ మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎం మోహన్ రెడ్డి దూడం మధు చిన్నం యాదగిరి పాము శివ కాంగ్రెస్ నుండి మెరుగు శ్రీధర్ జట్ట సిద్ధులు జూకంటి సంపత్ జూకంటి రమేష్ మల్లెల శ్రీకాంత్ తో పాటు మరో 5 గురు కూడా కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పోటీ పడుతున్నారు బి.ఆర్.ఎస్ నుండి టికెట్ల కోసం పంతం కృష్ణ నీలపల్లి కవిత బింగి రవి బేతి రాములు పాశికంటి శ్రీను. పాశికంటి సంపత్ కూతాటి అంజన్. పోరెడ్డి శీను మొరిగాడి వెంకటేష్ కుందన చందు కుండే సంపత్ వప్పురి శంకరయ్య ఎలగల హరికృష్ణ పూల శ్రావణ్ జూకంటి చిన్న ఉప్పలయ్య రమణారెడ్డి దడిగ రమేష్ జింకల రామకృష్ణ జూకంటి శ్రీకాంత్ పార్టీ టికెట్లు ఆశిస్తున్నారు.

# పిప్పల్ కోటి భూనిర్వాసితు అక్రమ అరెస్టుకు సీపీఎం ఖండిస్తుంది : జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్




పిప్పల్ కోటి గ్రామస్తులను అరెస్టు దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యములో పిప్పల్ కోటి భూనిర్వాసితులను అక్రమంగా అరెస్టు లు చేయడాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది . అరెస్టు చేసిన వారినీ వెంటనే విడుదల చేసి ముఖ్యమంత్రికి కలిపించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది . బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా చానాక కొరట బ్యారేజి ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు . పిప్పల్ కోటి రిజర్వాయర్ పనులు పూర్తికాకుండా అసంపూర్తిగా ఉంచి ఎలా ప్రాజెక్టు పూర్తి అయ్యిందని చెపుతారు ?. రైతులను దొంగల్లా అరెస్టులు చేయడం ఏమిటి ? రైతుల అరెస్టుపై శాసనసభ్యులు పాయల్ శంకర్ అనిల్ జాదవ్ ,కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ లు వేదిక పైన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి .రైతులకు న్యాయం చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!



ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్మెంట్లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com